**కథ**

వంటింట్లో నుంచి పక్కింటి సుభద్ర గొంతు వినిపిస్తోం ి. మాటల మధ్యలో తన పేరు వినిపించడంతో లోపలికి వెళ్ళకు ండా గుమ్మంపక్కనే నిలబడిపోయింది, ఆఫీసుకి వెళ్తూ అవసరమైన ఫైల్ ఒకటి మర్చిపోయి వెనక్కి తిరిగి వచ్చిన సంధ్య.

''ఏమ్మా శైలూ ఇ టర్మీడియెట్ ఫస్ట్ క పాసయ్యావట కదా! తరువాత ఏం చేద్దామనుకుంటు న్నావ్? మీ వదిన నిన్ను పై చదువులు చదివించేదీ లేనిదీ తెలుసుకున్నావా? అ ునా- నా పిచ్చిగానీ ఆ గయ్యాళి మహాతల్లి నిన్ను చదివించకపోయినా యింట్లో నుంచి వెళ్ళగొట్టకపోతే అదే చాలు- ఏమంటావ్?'' సంధ్య ఆఫీసుకి వెళ్ళిపోయిందనుకుని ఒకింత నిర్లక్ష్యంతో తన మా ల చాతుర్యాన్నంతా ఉపయోగించి మాట్లాడుతున్న సుభద్ర మాటల్ని విం యా కాౖటాటలా బ ిసుకుపోయింది సంధ్య.

''ఈ గ్లాసు పంచదార య ్వ శైలూ. పొయ్యి మీద టీ మరుగుతుంటేగానీ పం దార నిండిపోయిందని గుర్తుకురాలేదు నాకు'' వె గా వచ్చిన సంగతి బయటపెట్టింది.

అప్పుడు వినిపించింది శైలు గొంతు పదునుగా- ''చూడండి సుభద్రగారూ! కన్నా వయస్సులో ఎంతో పెద్దైన మీతో ఇలా మ ట్లాడవలసి రావడం చాలా దురదృష్టకరం. ఎందుకు మా కుటుంబ విషయాలు మీకు? అవ ాలు అందరికీ వుంటాయి. ఇరుగూ పొర గూ అన్నప్పుడు ఇటువంటి చిన్న చిన్న సహా ాలు తప్పకుండా చేసుకోవాలి. కానీ మీ అవసర ు తీరడం కోసం యింత నీచానికి దిగజారా ంటారా? మొన్న కాఫీపొడి కోసం వచ్చినప్పుడు ా గే మాట్లాడారు. ఏవో అవసరాలకి వచ్చి మావాళ్ళ మీద లేనిపోనివన్నీ కల్పించి చెప్పారు. మీ అవ ం తీరిపోతుంది కానీ- మీ చెప్పుడు మాటలు నేవారిపై ఎంతటి ప్రభావం చూపుతాయో ఎప్పుడై ఆలోచించారా? నా చదువు మావాళ్ళకి భారం ు తుం దనుకుంటే నాకా చదువే అక్కరలేదు తను నన్ను చదివించకపోయినా ఫరవాలేద మీ మాటలు మమ్మల్ని విడదీయకుండా వుం చాలు. దయచేసి యింకెప్పుడూ అలా మాట్లాడక డి. మా వదినలో నేను కోల్పోయిన నా తల్లిని చూ కుంటున్నాను.''

అలుపు తీర్చుకోడానికి క ్నపాగి- ''ఇందాక మీరన్నారే గయ్యాళీ అని. ఆవిడ ంపాదనే మీరు మీ అవసరాలకి ఉపయోగించుక వేది. అన్నట్టు పంచదార అడిగినట్టున్నారు. ా స్తాను కానీ- మీరు ఇంతకుముం దు అప్పుగా తీసె ్ళిన సరుకులన్నీ సాయంత్రంలోగా తెచ్చివ్వండి. వ వదిన చేసే కష్టం నేలపాలవ్వడం నాకిష్టం లేదు''

ఎవరినీ నొప్పించకుండా ర పనేదో తను చూసుకునే శైలూయేనా ఆ మా లంటోంది. ఆశ్చర్యం గా వుంది సంధ్యకి.

ూతి ముడుచుకొని వంటింటి వెనక ద్వారం నుం ి విసవిసా వెళ్ళిపోయింది సుభద్ర.

ంధ్య కదిలి అప్పుడే వచ్చినట్టుగా ముఖంలో ఏ సంభాషణ తాలూకు భా లు కనిపించనీయ కుం ా ఫైలు వెతుక్కుని యింటి తలుపు దగ్గరగా వేసి బస్టాప్ వైపు నడక సాగించింది.

మె వెళ్ళేసరికి ఆఫీసుకి అరగంట ఆలస్యమైంది. సంజాయిషీగా ఏదో చెప్పబోయిన



సంధ ని ఆమె పై అధికారి వారిస్తూ- ''సిన్సియర్‌గా పని ేవారు ఎప్పుడో ఒకసారి లేటయినంత మా ్రాన సంజాయిషీ యివ్వాల్సిన అవసరం లేదు సంధ ్. ఇది ఆనవాయితీ కాకుండా చూసుకుంటే చాల యిదిగోండి రిజిస్టర్. సంతకం పెట్టండి'' అం ా రిజిస్టర్ అందించింది.

ను కష్టపడి పనిచేయడాన్ని గుర్తించి ఆమె మా ్డిన మాటలు వింటుంటే సంధ్యకి గర్వంగా అని ించింది.

''థాంక్యూ మేడమ్''- అంటూ రిజిస్టర్ అందుకుని ంశయంగా అడిగింది.

''మేడమ్- నాకు హాఫ్ డే లీవు కావాలి''

ఆమె చిరునవ్వుతో పర్మిషన్ యిచ్చింది.

ంతకం పెట్టేసి మరోసారి థాంక్స్ చెప్పి బయ ికి వస్తూండగా వెనక నుండి వినిపించింది ''సంధ్యా ఒక గుడ్ న్యూస్- మీకు త్వరలో ప్రమోషన్ రాబో ంది. పార్టీ గ్రాండ్‌గా వుండాలి. మీ యిం ్లోనే సుమా''

మెల్లగా వెనుతిరిగి వచ్చి- ''మేడమ్ మీరు నా చూపిస్తున్న అభిమానానికి ఎలా కృతజ్ఞతలు చె అర్థం కావడం లేదు'' ఆనందంతో మా అతికష్టం మీద వాక్యాన్ని పూర్తి చేయగలిగింది చెమర్చుతుండగా సంధ్య.

''దుఃఖంలోనే కాదు సంతోషం ఎక్కువై కన్నీళ్ళొస్తాయని నాకు తెలుసు సంధ్యా- మీరు ప్రాక్టికల్‌గా చూపించాలా ఏం?'' ఆమె మాట నవ్వేసింది సంధ్య.

''ఇలాగే ముందు ముందు కూడా అంకితభా తో పనిచేస్తే చాలు. మాకు మీరు కృతజ్ఞ తెలియజేసినట్టే'' అంది చివరిగా.

బాస్‌ననే అధికారాన్ని ఆఫీసులో ఎప్పుడు చెలాయించదామె. ఆఫీస్ వాతావరణాన్ని ఆహ్లాదక గా ఉంచడానికి తన క్రింది ఉద్యోగులతో ఫ్రెండ్లీ వుంటుంది. ఆ విషయాన్ని అలుసుగా తీసుక పనిచేయకుండా అతి చొరవ ప్రదర్శించే వారి మాత్రం కఠినంగా ఉంటుందామె. సంధ్యం ప్రత్యేకమైన అభిమానం కనబరుస్తుంది. దానిక్కా ణం సిన్సియర్‌గా వర్క్ చేసే సంధ్య వైఖరే.

★★★

మధ్యాహ్నం లంచ్ చెయ్యాలనిపించక అలా బయల్దేరుతున్న సంధ్యను ఆమె కొలీగ్ వసుంధ ఆపి- ''అర్జెంట్ పని మీద వెళ్తున్నట్టున్నావ్- నిన్ను మరీ ఎక్కువసేపు నిలబెట్టనుగానీ, లాస్ట్‌మంత్‌లో దగ్గర అప్పుగా తీసుకున్న రెండు వేలు ఇదిగో, ఓసా లెక్కపెట్టుకో-'' అంది డబ్బందిస్తూ.

''లెక్కపెట్టుకోడానికి నీమీద నమ్మకం లేకపో కదా'' అందుకుని అలాగే బ్యాగ్‌లో పెట్టుకుం అంది సంధ్య.

''సంధ్యా! అవసరానికి నువ్వు నన్ను ఆదుకున్నావ్- ఈ డబ్బు అప్పుడు నాకు ఎంత ఉపయోగపడింది. థాంక్యూ వెరీమచ్- నీలాం మంచి ఫ్రెండ్ నాకున్నందుకు నేను చాల అదృష్టవంతురాలిని.''

''అవసరం ఎవరిదైనా ఒకటే వసూ- ఎదుటివా స్థానంలో నిలబడి ఆలోచిస్తే అర్థమౌతుంది, సమస్య తీవ్రత ఎంతో. అయినా నాకెప్పుడైనా నీ సహాయం కావల్సివస్తే చెయ్యవా ఏం-'' నవ్వుతూ ప్రశ్నించింది సంధ్య.

''అటువంటి అవకాశం వస్తే అస్సలు వొదుల కోను. నా ప్రాణాలైనా యిస్తానే'' సిన్సియర్‌గా అంది వసుంధర.

''సహాయం మాట ఎలా వున్నా నన్ను మాత్రం కష్టాల్లో పడదోయకే నీకు పుణ్యం వుంటుంది'' రెండు చేతులూ జోడించి సంధ్య అన్న తీరుకి వసుంధర పకపకా నవ్వేసింది. ఆమె నవ్వుతో శ్రుతి కలిపింది సంధ్య.

★★★

ఆఫీసు ముందే ఆటో ఎక్కి షాపింగ్ కాంప్లెక్స్ పేరు చెప్పి వెనక్కి వాలి కళ్ళు మూసుకుంది.

ఆమె ఆలోచనలు శైలూ చు ట్టూ పరిభ్రమిస్తున్నాయ్.

శైలూ- సంధ్య భర్త శ్రీరాం స్వంత చెల్లెలు. శ్రీరాం మరో తమ్ముడు శ్రీకర్ ఢిల్లీలో సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగి. జాబ్ రాగా పెళ్ళి చేసుకుని



అక్కడే సెటిల్ అయ్యాడు. ఇంకా ల్లలు లేరు.

శ్రీరాం, సంధ్యలు యిద్ద రా ప్రభుత్వోద్యోగులే. వారికి యిద్దరు పిల్లలు ని ,, నిఖిల్.

శైలూకి తొమ్మిదేళ్ళు వుంట యేమో తండ్రి చనిపోయేనాటికి. ఇక అప్పటిన ుండీ కుటుంబ భారమంతా తల్లి అన్నపూర్ణమ్మ పీ ే పడింది. ఉన్న నాలుగెకరాల భూమిని కౌలుకిచ్చి చ్చే రాబడితోనే పిల్లల్ని బాగా చదివించింది.

కష్టపడి చదివి ఉద్యోగాలు ంపాదించుకొని జీవితంలో పైకివచ్చిన యిద్దరు కొ డుకుల్ని ఊరు ఊరంతా ుచ్చుకుంటుంటే వారిని చూసుకొని ి ్రపడేదామె.

శైలూ కూడా చదువుపై ఏకాగ్రతను కలిగి ం చి మార్కులతో పాసవుతూ ఇంటర్ కూ వచ్చింది.

తల్లి దగ్గరే వుంటూ పక్కనే వున్న టౌన్లో ఇ ుర్ ఎగ్జామ్స్ రాసిన వారం రోజులకి అ పూర్ణమ్మ గుండెజబ్బుతో అకాల మరణం చెంద .

తల్లి మరణం శైలూని బాగా క్రుంగదీసింది. ఆ పరిస్థితు ్లో శైలూ బాధ్యతని శ్రీరాం తీసుకున్నాడు. క ్రకాండలన్నీ పూర్తయ్యాక తమతోపాటు చెల్లెల్ని కూడా సిటీలోని తన యింటికి తీసుకొ ్చాడు.

యింట్లో బాగానే వున్నా సుభద్రలాంటి వారి చెప్పుడు మాటలు సంధ్యపై ఎంతో ప్రభావాన్ని

**పి. లక్ష్మీదేవి**

చూపాయి.

పిల్లలిద్దరూ పెద్దవాళ్ళవుతున్నారు. వారి చదువుకయ్యే ఖర్చు యిప్పుడే తడిసి మోపెడవుతోంది. ఎప్పటికీ ఇలాగే వుంటామనేం లేదుగా- యిక ముందు ముందు పెరిగే ఖర్చు మాటో? దీపం ఉండగానే యిల్లు చక్కబెట్టుకోవాలన్నట్టు సంపాదిస్తుండగానే నాలుగు రాళ్ళూ వెనకేసుకోవాలి. యిలా దాన ధర్మాలు చేసుకుంటూ పోతే నష్టం ఎవరికి? నీ పిల్లలకే కదా!

ఎంత ఆడపడుచు అయితే మాత్రం ఎన్ని రోజులని భరిస్తారు? మెడకి గుదిబండను మోస్తున్నట్టు- మీ అత్తగారికి మీ ఆయన ఒక్కడేనా కొడుకు? మీ మరిదీ ఉన్నాడుగా, పైగా అతనికింకా పిల్లల్లేరు. ఈవిడ బాధ్యత అతన్ని తీసుకోమనండి. ఎంత పొలాలమ్మి బ్యాంక్‌లో వేసినా మీ చేతి నుండి ఎంతో కొంత వదిలిపోకుండానే మీ గుండెల మీది బరువు దిగిపోతుందనుకుంటున్నారా?

ఎలాగూ అయ్యే ఖర్చులు అవుతూనే వుంటాయి. కనీసం చదునైనా యిక్కడితో ఆపిం చెయ్యండి. మీరు కాస్త ఊపిరి తీసుకో గల్గుతారు.

నెలంతా కష్టపడి సంపాదిస్తావు- ఏదో నీ కష్టార్జితం నీ పిల్లలకి చెందాలని నీ మేలుకోరి చెబుతున్నామంటూ యిచ్చే ఫినిషింగ్ టచ్.

తనకేదో మంచి చేస్తున్నట్టు నటిస్తూ ఆ మంచితనం ముసుగులో తమ అవసరాలను తీర్చుకునే నీచమైన మనస్తత్వం కలిగిన వారి మాటలు పట్టించుకొని ఇప్పటికే శ్రీరాం దగ్గర చాలాసార్లు శైలూ తమతో ఉండటం పట్ల అయిష్టతను వ్యక్తం చేసింది సంధ్య.

అతను ఎలా నచ్చచెప్పడానికి ప్రయత్నించినా వినే స్థితిలో లేనంతగా ప్రభావితం చేశాయి వారి మాటలు.

అందుకే శ్రీరాం ఎంత కన్విన్స్ చేయాలని చూసినా మొండిగా వాదించింది. ఫలితంగా వారిద్దరి మధ్య మానసికంగా ఎంతో దూరం పెరిగిపోయింది.

అతను ఈ పరిస్థితుల్లో తనలో తాను ఎంతలా కుమిలిపోతున్నాడో ఆలోచిస్తే యిప్పుడు అర్థమౌతోందామెకి.

తన మొండి వైఖరితో శ్రీరాం మనస్సుని యిప్పటికే చాలా గాయపరిచింది. ఆమె ప్రవర్తనతో విసిగిపోయిన శ్రీరాం చివరికి- "సంధ్యా ఒక్క నెల రోజులు ఓపికపట్టు. శైలూని తమ్ముడి దగ్గరకు పంపించేస్తా. ఒకవేళ నీలాగే వాడి భార్య కూడా ఫీలైతే- దాన్ని హాస్టల్లోనైనా ఉండమంటాను గానీ- ఈ యింట్లోకి మాత్రం తీసుకురాను. ప్లీజ్" అంటూ చెమ్మగిల్లిన కళ్ళతో ప్రాధేయపడటం గుర్తొచ్చి, గుండెనెవరో పిండేసినట్టయ్యింది. కళ్ళల్లో నిండుగా

చేరిన నీరు చెంపల మీదికి జారింది.

ప్రొద్దున జరిగిన సంఘటన జ్ఞప్తికి వచ్చి అప్రయత్నంగా కళ్ళు మళ్ళీ నీళ్ళతో నిండుకున్నాయి.

అనుబంధాలకు శైలూ యిచ్చే విలువేమిటో పూర్తిగా అవగతమైందామెకు. తనకన్నా వయస్సులో చిన్నదైనా పరిణితి చెందిన మనస్సుతో ఆలోచించ గలిగింది. ఆమె ఉనికే తనకి అయిష్టమన్నట్టు ప్రవర్తించినా, సూటిపోటీ మాటలతో మనస్సుని గాయపరిచినా మౌనంగా భరించిందే తప్పా-నోరు విడిచి ఒక్కమాటా అన్లేదు. శ్రీరాంతో చెప్పుకోనూ లేదు.

కన్న తల్లిని పోగొట్టుకొని కొండంత దుఃఖాన్ని గుండెల్లో దాచుకుని వచ్చినా- అమ్మ తరువాతి అమ్మలాంటి వదిన స్థానంలో నుండీ కాస్తంత వోదార్పుని కూడా అందించలేదు సరికదా, ఇంకా పసితనం వీడని ఆమె పట్ల తన పంతం నెగ్గించుకుంది.

తన ఎమ్మే డిగ్రీ పుస్తకాల పరిజ్ఞానాన్ని సంపాదించుకోవడానికే తప్ప, లోకాన్ని చదివి తెలుసుకోవడానికి ఉపయోగపడలేదు.

ఏ డిగ్రీలూ లేకుండానే వయస్సులో చిన్నదై ఉండీ, సమాజంలోని వ్యక్తుల నడవడికలను, మనస్తత్వాన్ని అంచనా వేస్తూ, చెప్పుడు మాటల విషప్రభావానికి లోనుకాకుండా తమతాను రక్షించు కుంటూ తమ మధ్య అనుబంధానికి ఏ ప్రమాదమూ రాకుండా జాగ్రత్తపడుతూన్న శైలూ ఉన్నతమైన వ్యక్తిత్వం ముందు- ''డబ్బే ప్రధానంగా భావించి, బంధాలను సైతం తెంచుకోవడానికి సిద్ధపడిన తన వ్యక్తిత్వానికి ఏపాటి విలువుంది?''

ఎంతో కష్టపడి ఇంటర్మీడియట్ పాసైనా పై చదువులు చదివించడానికి అడ్డొచ్చిన తన సంకుచిత మనస్తత్వాన్ని తల్చుకుని ఆమె మీద ఆమెకే ఎంతో అసహ్యం వేస్తోంది ఆలోచిస్తున్నకొద్దీ.

ఆర్థికంగా ఏ లోటులేని తమకు శైలూ బాధ్యత భారమేమీ కాదు.

కన్నీళ్ళు తుడుచుకొని గట్టిగా నిర్ణయించుకుంది సంధ్య. ఏదో ఒకటి చేయాలి. తనవల్ల యింట్లో ఏర్పడుతున్న వెలితిని తనే పూడ్చేయాలి.

షాపింగ్ పూర్తికానిచ్చి యింట్లో అడుగుపెట్టేసరికి ఐదున్నరవుతోంది. హాల్లో ఓ ప్రక్కగా ఉన్న టేబుల్ దగ్గర కూర్చొని దీక్షగా ఏవో ఫైల్సు చూస్తుంటున్నాడు శ్రీరాం.

శైలూ పిల్లలిద్దరినీ చెరోప్రక్కనా కూర్చోబెట్టుకుని వారిచేత శ్రద్ధగా హోమ్ వర్క్ చేయిస్తోంది. సంధ్యని చూసి వెంటనే లేచి లోనికి వెళ్ళింది.

పిల్లలు ఆమె చేతుల్లోని ప్యాకెట్లను గమనించలేదు. శ్రీరాం చూసినా నిరాసక్తంగా ఉండిపోయాడు.

సంధ్య మనస్సెందుకో చిన్నబుచ్చుకు మంచి బెడ్‌రూంలోకి నడిచి చేతిలోని ప్యాకెట్లను ఓ ప్రక్కగా పెట్టి నీరసంగా బెడ్‌మీద వాలిపోయింది. ఎండలో షాపింగ్ చేయడం వలన కాస్త అలసటగా ఉన్నా ఆమె మనస్సంతా దూదిపింజలా తేలిపోయింది.

''వదినా! స్నానానికి నీళ్ళు తోడాను'' అంటూ వచ్చిన శైలూని చూసి టవలందుకుని మౌనంగా బాత్‌రూంలోకి నడిచింది సంధ్య.

తలారా స్నానం చేయగానే కొండంత భారం దిగిపోయినట్టనిపించింది. అప్పుడు చూసింది యింట్లో పరీక్షా-ఆఫీస్‌కి వెళ్తున్న హడావుడిలో చిందరవందరగా విసిరేసిన వస్తువులన్నీ నీట్‌గా సర్ది పొందిగ్గా అమర్చి ఉన్నాయి. దేవుడి గదిలో వెలుగుతున్న అగరొత్తుల పరిమళం యిల్లంతా పాకి ఏదో పవిత్ర భావాన్ని కలిగిస్తోంది. ఇల్లంతా కళగా కొత్త అందాన్ని సొంతం చేసుకుని అహ్లాదకరంగా వుంది.

హాల్లోకి వచ్చి బొట్టుపెట్టుకుని, పొడవాటి వెంట్రుకలను చిక్కుతీసి అలాగే గాలికి వదిలేసింది ఆరాలని.

శైలూ తెచ్చిన కాఫీ కప్పు అందుకుని అక్కడే ఉన్న సోఫాలో కూర్చుని మెల్లగా సిప్ చేస్తోంది.

పిల్లలిద్దరూ శైలూకి బాగా చేరువయ్యారు. స్కూల్ నుండి యింటికి రాగానే ఆమె చుట్టూతే తిరుగుతూ వుంటారు. వారిచేత హోమ్‌వర్క్ చేయించే బాధ్యతనే కాకుండా, ఇంటిపనీ, వంటపనీ చాలావరకూ తనే చేస్తోంది. ఏ విసుగూ లేకుండా, చిన్న వయసులోనే బాధ్యతెరిగి ప్రవర్తించే శైలూని చూస్తుంటే ముచ్చటేస్తోంది సంధ్యకి. ఆమెపై పనిభారం పడకుండా చూడాలని నిర్ణయించుకుంది-అప్పటికప్పుడే.

'అందరికి ఏ అవసరం వచ్చినా ఆదుకుంటూ వుండే నేను శైలూ విషయంలో అంత కఠినంగా ఎలా మారగలిగింది?' తిరిగి నిలదీయడం మొదలు పెట్టింది ఆమె అంతరంగంలోని ఆలోచనా పరంపర.

''సంధ్యా! మన రాఘువ లేడూ... అదే నా ఫ్రెండ్ రాఘవ. వాళ్ళు ఢిల్లీ వెళ్తున్నారట. మన శైలూని వాళ్ళతో పంపిద్దామనుకుంటున్నాను. ఈ ఆఫీస్ వర్క్‌తో నాకు లీవు దొరికేలా లేదు'' రాస్తూనే అన్నాడు శ్రీరాం.

ఆలోచనల్లోకి జారిపోయిన సంధ్యకి ఓ నిముషంపాటు ఏమీ అర్థం కాలేదు. అర్థమైన మరుక్షణం శైలూ వైపు చూసింది అప్రయత్నంగా. నిత్యకి ఏదో చెప్తోంది. ఆ క్షణం శైలూ కూడా నిత్యలాగే కన్పించిందామె కళ్ళకి. మరింత పరీక్షగా చూసింది.

శైలూ ముఖం అభావంగా ఉంది. ఎంత వెదికినా ఢిల్లీ వెళ్తున్నాననే సంతోషం కన్పించడం లేదామె ముఖంలో.

''శైలూ వెళ్తానందా?'' అతికష్టం మీద గొంతు పెగల్చుకుని అడిగింది.

''మనమే పంపిద్దామని అనుకున్నప్పుడు మళ్ళీ దాన్నెందుకు అడగడం'' విస్మయంగా చూస్తూ అన్నాడు శ్రీరాం.

కాఫీ కప్పు పక్కన పెట్టి నిశ్శబ్దంగా లేచి లోపలికి వెళ్ళి షాపింగ్ చేసి వస్తూ తెచ్చిన ప్యాకెట్లను శైలూ చేతిలో పెట్టింది సంధ్య.

ఆశ్చర్యంగా చూస్తూ నుంచున్న శైలూతో-''నీ కోసమే... చూడు'' అంది.

ఒక్కో కవరూ తీసి చూస్తోంది శైలూ. రెండు నైటీలు, ఖరీదైన నాలుగు చుడిదార్లు, రెండు రకాల చెప్పుల జతలు. శైలూ ముఖం నిండా అపనమ్మకం, అయోమయం కలిగలిసిన భావాలు..

మంచి పేరున్న కోచింగ్ సెంటర్ నుండి వస్తూ తెచ్చిన ఎమ్‌సెట్ అడ్మిషన్ ఫామ్‌ని బ్యాగ్‌లో నుండి తీసి అందించింది.

శ్రీరాంకి ఆనందంతో మాటలు కరువయ్యాయి. పిల్లలిద్దరూ సంబరంగా చూస్తున్నారు.

ప్యాకెట్లన్నీ పక్కన పెట్టి 'వదినా' అంటూ సంధ్య వొడిలో వాలిపోయింది శైలూ.

ఆమెని ఆత్మీయంగా హృదయానికి మరింత దగ్గరగా హత్తుకుంది సంధ్య.

ఆమె చెంపల నుండి ధారాపాతంగా కారుతోన్న కన్నీళ్ళు శైలూ తలపై రాలుతున్నాయ్ బొట్లు బొట్లుగా- చూస్తున్న శ్రీరాంకి, అవి చెల్లెల్ని ఆశీర్వదిస్తు న్నట్టు అన్పించింది.

''శ్రీరాం-శైలూ నా బిడ్డ, అది నా దగ్గరే వుంటుంది. ఎక్కడికీ వెళ్ళదు'' వెక్కిళ్ళ మధ్య అంటోంది సంధ్య.

శ్రీరాం-సంధ్య తల నిమిరాడు ప్రేమగా.

''హాయ్! అక్క ఎప్పటికీ మనతోనే వుంటుందిక-'' అంటూ పిల్లలిద్దరూ సంతోషంతో చప్పట్లు చరిచారు. వారి కేరింతలతో ఆ యింటిని ఆవరించుకున్న నిశ్శబ్దమంతా కరిగిపోయింది.

★

